# ఎడారిలో కోయిల

-చిన్నకోట సుశీలాదేవి



గ్రీష్మ రుతువు. పైన ఎండ మాడ్చేస్తోంది. కాలిక్రింద చెప్పులు అరిగిపోయి మడమల దగ్గర రోడ్డుమీది తారు అంటుకుని భగ్గుమంటోంది. వేడిగాలి రెండు చెవుల్లోనూ హోరుమంటోంది. చొక్కా చెమటకు తడిసిపోయి ఒంటికి అతుక్కుపోయింది.

వీటినేమీ పట్టించుకోకుండా నిరంజన్ నడుస్తున్నాడు. ఈ శారీరక బాధని మించి అతని మనస్సు రెట్టింపు బాధతో నలిగిపోతోంది. ఘనీభవించిన అగ్నిపర్వతం పగిలి లావా పెల్లుబికినట్లు అతని మనస్సులో అవమాన జ్వాల పైకెగసిపడుతోంది. అతని బాధకు దుఃఖానికి కారణం ఇటీవల జరిగిన సంఘటనలు. తనకు కావలసినవాళ్ళు, తను కావాలనుకున్నవాళ్ళు మనస్సుపై వేసిన సమ్మెటపోటులు, చేసిన ద్రోహాలు, కలిగించిన అవమానాలు అవన్నీ గుర్తుకొచ్చి శరీరం ఉడికిపోతోంది.

ఆ సంఘటనలన్నీ మరచిపోదామన్నా మర్చిపోలేకపోతున్నాడు. సినిమా రీలు వలె క్రమం తప్పకుండా కళ్ళముందు తిరుగుతూనే ఉన్నాయి.

చాలా రోజుల క్రితం

ఒకనాటి రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఇంటికొచ్చాడు నిరంజన్. గేటు తీసుకుని లోపలకు అడుగుపెడుతూనే ఇల్లంతా సందడిగా ఉన్నట్లు గమనించాడు. ఎవరైనా బంధువులొచ్చారేమో అనుకున్నాడు నిరంజన్.

"అన్నయ్యా! పెద్దక్కయ్య వచ్చింది!" వాకిట్లో వుండగానే చిన్నతమ్ముడు వార్త అందించాడు.

'అలాగా' అంటూ లోపలికి అడుగుపెట్టాడు.

హాల్లో అందరూ కూర్చుని కబుర్లు

చెప్పుకుంటున్నారు. నిరంజన్‌ని చూడగానే అక్క జానకి పలకరించింది. "ఏరా! నరేన్ బాగున్నావా?" అంటూ

"ఆ... బాగానే ఉన్నా!" పొడిగా అనేసి తన గదిలోకి వెళ్ళిపోయాడు నిరంజన్.

"అమ్మా! వీడిలా చిక్కిపోయాడేమిటి?" జానకి గొంతు గంటలా మోగుతోంది.

"ఏం చెప్పమంటావే తల్లీ! ఆ మాయదారి ఉద్యోగం కోసం బెంగపెట్టుకుని చిక్కి సగమయ్యాడు. సరిగ్గా తిండి తినడు, నిద్రపోడు" తల్లి అంటోంది.

"బెంగ పెట్టుకుంటే ఉద్యోగాలొస్తాయా? తెలివి తేటలుండాలి. మా మరిదిని చూడు. వీడికన్నా చిన్నవాడు అప్పుడే మూడేళ్ళవుతోంది ఉద్యోగంలో చేరి" అక్కగారి అత్తింటి గొప్పలు వినలేక తలుపులు వేసుకున్నాడు నిరంజన్.

పెళ్ళయ్యాక ఆడవాళ్ళకి మొగుడివైపు బంధువులే దగ్గరివాళ్ళవుతారేమో? మొగుడి గురించి తప్ప ఇక వేరే మాటలు వుండవేమో వీళ్ళకు అనుకున్నాడు నిరంజన్ విసుక్కుంటూ.

నిరంజన్ మంచంమీద వాలి కళ్ళు మూసుకున్నాడు. ఆలోచనలతో అలసిన మనస్సు నిద్రలోకి జారింది.

"అన్నయ్యా! అమ్మ అన్నానికి రమ్మంటోంది" అంటూ చెల్లెలు తలుపు బాదుతుంటే మెలకువ వచ్చింది. లేచి తలుపు తీసుకుని వంటింట్లోకి వెళ్ళాడు.

అక్క పిల్లలు గోలగోలగా అరుస్తున్నారు. వాళ్ళకు మించి జానకి అరుస్తోంది. ఆ రణరంగంలో వుండలేక వెనుతిరిగాడు.

"అదేమిట్రా! వెళ్ళిపోతున్నావ్?"

'తర్వాత తింటాలే!"

"ఏరా! మరీ అలా తయారయ్యావేమిట్రా? రాకరాక వచ్చానా? ఆప్యాయంగా నాతో ఒక్క మాట మాట్లాడలేదు!" జానకి నిష్ఠూరంగా అంటోంది.

ఏం మాట్లాడాలి వీళ్ళతో? సంభాషణ ఎక్కడ మొదలెట్టినా తిరిగి తిరిగి తన ఉద్యోగం దగ్గరికే వస్తుంది. ఇంకా ఉద్యోగం రాలేదని తన మీద జాలి. సానుభూతి చూపిస్తారు. అది తను భరించలేడు. అందుకే ఈ మధ్యకాలంలో ఎవరితోనూ మాట్లాడడం లేదు. అంతేకాదు, తనకుద్యోగం వచ్చే వరకు ఎవరితోనూ మాట్లాడకూడదని నిర్ణయం తీసుకున్నాడు.

"నరేన్! వచ్చి కూర్చో!"

నిరంజన్ ఇక తప్పదన్నట్లు వెనక్కి తిరిగాడు. భోజనాలు చేస్తుండగా నిరంజన్ తమ్ముడు రఘు వచ్చాడు.

"అరె.. అక్కయ్య వచ్చిందే! ఎప్పుడొచ్చావ్? ఏమిటీ విశేషం? ఏరా పిల్లలూ! బాగా అల్లరి చేస్తున్నార్రా?" అంటూ పలకరించాడు.

"సాయంత్రం వచ్చాను. ఎక్కడికెళ్ళావు? డిగ్రీ రిజల్ట్సు వచ్చాయా?" అనడిగింది జానకి.

"ఆ... ఫస్ట్ క్లాస్ వచ్చింది!" అంటూ వచ్చి పిల్లల పక్కన కూర్చున్నాడు రఘు.

తల్లి అతనికి భోజనం పెట్టింది.

"ఎం.ఎ. చదువుతావా?" జానకి అడిగింది.

"ఇంకా చదువా? నేనటువంటి బుద్ధి తక్కువ పని ఎన్నడూ చేయను! మంచి ఉద్యోగం చూసుకుంటున్నాను!" అన్నాడు రఘు.

నవ్వింది జానకి.

"నరేన్ ఎం.ఎ. ఫస్టుక్లాసులో పాసయి అయిదేళ్ళవుతోంది. వాడికి ఇప్పటికింకా ఉద్యోగం రాలేదు. నీ డిగ్రీ చదువుకు ఎవరిస్తార్రా ఉద్యోగం?" అంది.

ఆ మాట వినగానే నిరంజన్ మనసు భగభగ మండిపోయింది. అక్కడి నుండి పారిపోవాలను కున్నాడు. కానీ మరీ బయటపడినట్లు వుంటుందని తలొంచుకుని గబగబా తినసాగాడు.

"ఈ కాలంలో ఉద్యోగం సంపాదించాలంటే డిగ్రీలు అక్కర్లేదే అక్కా! బుర్రలో తెలివీ, గుండెల్లో ధైర్యం ఉంటే ఈ లోకంలో ఉద్యోగం దొరకడం చాలా తేలిక!" అన్నాడు రఘు.

"అయితే మీ అన్నయ్యకి అవి లేవంటావా?"

"అన్నయ్య గురించి నాకు తెలీదుగానీ, నేను మాత్రం ఒక బిజినెస్ మొదలెట్టాను!"

"ఏమిటా బిజినెస్?"

"ఇప్పుడు కాదు. ఒక నెల గడిచి, మాకు లాభం వస్తే అప్పుడు చెప్తా..."

"అన్నయ్యని కూడా చేర్చుకోవచ్చుగా! ఏరా! నరేన్..." జానకి నిరంజన్ వైపు తిరిగి చూసేసరికి అప్పటికే అతను చేయి కడుక్కుని వెళ్ళిపోయాడు.

* * *

"నిరంజన్ నీతో కొద్దిగా మాట్లాడాలి!"

మర్నాడుదయం... బయటికి వెళ్తున్న నిరంజన్ అక్కగారి మాట విని ఆగాడు.

"చెప్పేదేమిటో రెండు ముక్కల్లో చెప్పు! నేను త్వరగా వెళ్ళాలి" అన్నాడు.

తమ్ముడలా కఠినంగా మాట్లాడడం ఆమెకు కష్టం కలిగించినా నవ్వు తెచ్చుకుని...

"అలాగేలే! కూర్చో!" అంది.

నిరంజన్ అస్థిమితంగా కూర్చున్నాడు.

"గుడివాడలో మా పినమామగారున్నారు. వాళ్ళమ్మాయిని నీకివ్వాలనుకుంటున్నారు" అంది.


"నాకా? పెళ్ళా?... ముందు ఉద్యోగం రానీ!"

"ఉద్యోగం కూడా ఆయనే వేయిస్తాడు. ఆయన చాలా పలుకుబడి కలిగిన మనిషిలే!"

నిరంజన్ ముఖం ఎర్రబడింది.

"ఇంకొకరి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడటం నాకిష్టం లేదు!" అన్నాడు.

"నాకు తెలుసు నువ్విలా అంటావని. కాని కాస్త మంచి-చెడు ఆలోచించనక్కర్లేదా? నీకు చదువు పూర్తయి ఐదేళ్ళు కావొస్తోంది. ఇంతవరకూ ఉద్యోగం రాలేదు. అసలొస్తుందో రాదో తెలీదు. నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకుని నాన్న నిన్ను చదివించారు. ఇంకో మూడేళ్ళలో నాన్న కూడా రిటైరవబోతున్నారు. ఈ పరిస్థితుల్లో నీకు ఉద్యోగం రాకపోతే ఎంత కష్టమో ఆలోచించావా? నీకో చెల్లెలుంది. దానికి పెళ్ళి చేయాలి. ఇల్లు గడవాలి. ఈ ఇంటిమీద అప్పు కూడా ఇంకా తీరలేదు. నువ్వలా ఉద్యోగ విషయంలో పట్టుదల పడితే ప్రయోజనం ఏముంది? నీ గురించి కాదు, నీ వెనక నున్న కుటుంబం గురించి ఆలోచించు. ఈ పెళ్ళి



చేసుకుంటే బాగా కట్నం వస్తుంది. మంచి ఉద్యోగం వస్తుంది. నాన్న అప్పులు తీరతాయి. అన్ని విధాలా చాలా బాగుంటుంది. ఆలోచించు".

'ఈ పెళ్ళి చేసి నా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు హరించి నన్ను ఉచ్చులో బిగించాలనుకుంటున్నావా? అదెన్నటికీ జరగదు' అనుకున్నాడు మనసులో.

"నేనింకో రెండ్రోజులుంటాను. ఆలోచించి చెప్పు" అంది జానకి.

"ఆలోచించాల్సిందేమీ లేదు. నేనీ పెళ్ళి చేసుకోను. ఎప్పటికైనా నా స్వశక్తిమీద ఆధారపడి స్వయం ప్రతిభతో ఉద్యోగం సంపాదిస్తాను. ఒకవేళ ఉద్యోగం రాకపోతే నిరుద్యోగిగానే చస్తాను కాని ఆత్మాభిమానాన్ని చంపుకోలేను".

'నరేన్! ఇంత వయసొచ్చి ఇంకా తండ్రిమీద ఆధారపడి బ్రతుకుతున్నావ్! మరి దానికి అవమానంగా లేదా?' అంది వ్యంగ్యంగా.

నిరంజన్ విసురుగా లేచి "ఉంది! ఇప్పటికే సిగ్గులేని బ్రతుకు బ్రతుకుతున్నా. ఈ పెళ్ళి చేసుకుని ఇంకా అవమానాలు పొందలేను. వస్తాను!" కోపాన్ని అణచుకుంటూ అన్నాడు.

ఇక అక్కడ క్షణం ఉండలేక గబగబా బయటికి నడిచాడు. 'హు... దేనికైనా ప్రాప్తం ఉండాలి' అక్క గొణుగుడు వినిపించింది.

ఉద్యోగం కోసం పెళ్ళి చేసుకోవడం తన వల్ల కాదు. పెళ్ళి గురించి తన ఆలోచనలు వేరు. ముందు మంచి ఉద్యోగం సంపాదించుకోవాలి. ఆ తర్వాత తను ప్రేమించిన సుజాతని పెళ్ళి చేసుకోవాలి. అదే తన కోరిక.

నిరంజన్ తిన్నగా ఎంప్లాయిమెంటు ఆఫీసు వైపు నడవసాగాడు. పది నిముషాల్లో ఆఫీసు చేరుకున్నాడు. అక్కడ పెద్ద 'క్యూ'. ఇంత ప్రొద్దున్నే వీళ్ళందరూ ఎలా వచ్చారబ్బా! అనుకున్నాడు. ఆ క్యూలో నిలబడాలా? రేపు రావాలా? అని ఆలోచిస్తూ రోడ్డు ప్రక్కగా నిలబడ్డాడు.

అక్కగారిని తప్పించుకోవాలని ఇంట్లో ఏం తినకుండా వచ్చాడు. ఆకలి దంచేస్తోంది. కృష్ణా ఇంటర్నేషనల్‌కి వెడితే... ఆ స్టార్ హోటల్‌కి సుజాత వచ్చే టైము ఇదే. అక్కడికి వెడితే సుజాత టిఫిను పెట్టిస్తుంది. కాని అభిమానం చంపుకుని సుజాత ఇప్పించే టిఫిను తినేకంటే ఆకలితో బాధపడడమే మేలు. సుజాత ఇప్పుడైతే ఉద్యోగస్తురాలైంది కాని ఒకప్పుడు తను కూడా ఉద్యోగం కోసం ఈ ఆఫీసు చుట్టూ ఎన్నిసార్లు తిరిగిందో! సుజాతతో పరిచయం ఈ ఎంప్లాయిమెంటు ఆఫీసులోనే కలిగింది. ఇద్దరూ ఎన్నో విషయాలు గంటల తరబడి మాట్లాడుకునేవాళ్ళు. ఒక రోజు సుజాత దగ్గరి నుండి ఉత్తరం వచ్చింది. కృష్ణా ఇంటర్నేషనల్ హోటల్‌కి రమ్మని -

ఎందుకో అనుకుంటూ వెళ్ళాడు.

అక్కడ సుజాత రిసెప్షనిస్టుగా కనిపించింది.

ఆమె రూపమే మారిపోయింది.

చక్కని సిల్కు చీర కట్టుకుంది. ఎత్తుగా ముడివేసుకుంది. మెడలో ముత్యాలహారం. ఆ రోజు సుజాత ఎంతో అందంగా కనిపించింది.

'నాకిక్కడ ఉద్యోగం వచ్చింది. నీకు చెప్పాలని ఉత్తరం రాశా' అంది.

'అలాగా!'

'జీతమెంతో తెలుసా? నెలకు ఐదు వేలు. భోజనం, టిఫిను అంతా ఫ్రీ....' ఆనందంగా చెప్పింది.

నిరంజన్‌కి అసూయ కలిగింది.

అమ్మాయిగా పుట్టనందుకు క్షణకాలం బాధపడ్డాడు.

ఈ ఉద్యోగం ఎలా వచ్చిందీ, ఇంట్లోవాళ్ళు ఎంత సంతోషించిందీ సుజాత అన్నీ తనకి ఉత్సాహంగా చెప్తోంది.

నిరంజన్ మాట్లాడలేదు.

ఎంప్లాయిమెంటు ఆఫీసులో తనతో పాటు పేరు నమోదు చేయించుకున్న ఎంతోమందికి ఉద్యోగం వచ్చింది. కొంతమందికి రిజర్వేషన్సు వుండడం వలన, లంచాలివ్వడం వలన, అధికారుల సిఫారసు వలన... ఆడపిల్లలకున్న ప్రత్యేకతల వలన.. కాని తన దగ్గర డిగ్రీ సర్టిఫికేటు తప్ప ఇటువంటి 'ఉద్యోగార్హతలు' ఏమీ లేవు. ఇక తనకు ఉద్యోగం రాదేమో!

"ఏమిటి నిరంజన్ ఆలోచిస్తున్నావ్?" అంది సుజాత.

"అబ్బే ఏం లేదు!"

"నాకు ఉద్యోగం వచ్చినందుకు నీకు ఆనందంగా లేదూ!"

లేని నవ్వు తెచ్చుకుని "చాలా ఆనందంగా ఉంది" అన్నాడు.

"నీకు కూడా తొందరగా ఉద్యోగం వచ్చేస్తే..." అంటూ నవ్వింది సుజాత.

ఇంకో పరిస్థితిలో అయితే కొంటెగా సమాధానం చెప్పేవాడు. కాని ఇప్పుడు తనకి ఉద్యోగం ఇక దొరకదేమో! సుజాత తనకు దక్కుతుందో లేదో? ఈ ఆలోచనలు మనసుని తొలుస్తుండగా ఏం మాట్లాడలేకపోయాడు.

కొద్దిసేపు కూర్చుని వచ్చేశాడు.

ప్చ్... సుజాత ఆ ఉద్యోగంలో చేరి అప్పుడే ఆర్నెల్లవుతోంది. తనింకా నిరుద్యోగిగానే ఉన్నాడు.

ఎప్పుడు తను ఉద్యోగస్తుడవుతాడో?

"అన్నయ్యా! ఇక్కడ నిలబడ్డావే?"

నిరంజన్ ఆ మాటతో ఆలోచనల్లో నుండి బయటపడి తల తిప్పి చూశాడు. రఘు మరో స్నేహితుడితో స్కూటర్‌మీద కనబడ్డాడు.

"ఎంప్లాయిమెంటు ఆఫీసుకు వెళ్ళాలని" అన్నాడు.

"ఆ క్యూ చూశావా అన్నయ్యా! దేశంలోని నిరుద్యోగమంతా ఇక్కడే కనిపిస్తోంది. ఈ రోజుకిక లోపలకు వెళ్ళలేవు. అయినా నీ కార్డుని ఎన్నిసార్లు రెన్యూ చేయిస్తావు? ఇక దానిపై ఆశలు వదులుకో అన్నయ్యా..."

నిరంజన్ మాట్లాడలేదు. మనసులో మండిపడ్డాడు.

"ప్రతివాడూ సలహాలిచ్చేవాడే" కోపంతో పళ్ళు కొరుక్కున్నాడు.

"చివరిసారిగా ప్రయత్నం చేయనియ్యరా" అన్నాడు నిరంజన్.

"మేం ఈ ప్రయత్నాలు చేయకుండానే విసిగిపోయి, వేరే ప్రణాళిక వేశాం" అన్నాడు రఘు.

"ఏమిటది?"

"ఏమిటి?, ఎప్పుడు అని అడక్కు. త్వరలోనే వెండితెరపై కనబడును" అంటూ నవ్వి స్కూటర్ స్టార్ట్ చేశాడు.



## మళ్ళీనా....?

*మహిమా చౌదరికి లియాండర్ పేస్‌తో ఉన్న లవ్ ఎఫైర్ ఇంకా కొనసాగుతోందో లేదో అనే విషయం మీద రకరకాల విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ మహిమాచౌదరి మాత్రం డినోమోరియాపై మనసు పారేసుకుందనేది లేటెస్ట్ టాక్. 'బాజ్: ఏబర్డ్ ఇన్ డేంజర్' చిత్రంలో డినో మోరియాకు జంటగా మహిమా చౌదరి నటిస్తోంది. ఈ సమయంలో మహిమ డినోపై మనసు పారేసుకుందట. మళ్ళీనా.....?*

"వస్తా అన్నయ్యా!" అంటూ వెళ్ళిపోయారు వాళ్ళు.

"ఏం చేస్తున్నారో వీళ్ళు! కిళ్ళీకొట్టు పెడతారో, టీ స్టాలు పెడతారో? అంతకంటే వీళ్ళు చేసే బిజినెస్ ఏముంటుంది?..."

"కొడుకు టీస్టాల్ పెట్టాడని తెలిస్తే అమ్మా నాన్న ఎంత బాధపడతారో? ఇంట్లోవాళ్ళకు తలవొంపులు కలిగించే పని చేసేకంటే నిరుద్యోగిగా ఉంటేనే మంచిది.

నాన్నగారు తిడితే రఘు ఏం చేస్తాడో క్షణం ఆలోచించాడు. రఘు పట్టుదల గల మనిషి. ఇంట్లోంచి వెళ్ళిపోతాడేమో కాని, తను చేసే పని మాత్రం మానుకోడు. అప్పుడు ఎంత గొడవ జరుగుతుందో?

ఆ పూటకు ఎంప్లాయిమెంటు ఆఫీసులోకి వెళ్ళే ఉద్దేశం మానుకున్నాడు నిరంజన్. రఘు విషయం సుజాతకి చెప్పాలనిపించింది. తిన్నగా హోటల్‌కి బయలుదేరాడు.

నిరంజన్ వెళ్ళేసరికి సుజాత ఒక యువకుడితో మాట్లాడుతూ మధ్య మధ్య గట్టిగా నవ్వుతోంది.

నిరంజన్ ఆ యువకుడివైపు చూశాడు. సూటులో నీట్‌గా అందంగా ఉన్నాడతను. తన వైపు చూసుకున్నాడు. మాసిన గడ్డం, నలిగిన బట్టలు, అరిగిపోయిన హవాయి చెప్పులు. అతనితో పోల్చుకుని సిగ్గుపడ్డాడు. అతని హుందాతనానికి అసూయ చెందాడు.

వెనక్కి తిరిగి వెళ్ళిపోదామనుకుంటుండగా... సుజాత నిరంజన్‌ని చూస్తూనే...

"నరేన్! రా... రా...!" అంటూ ఆహ్వానించింది.

నిరంజన్ వెళ్ళాడు.

"ఇతడు సతీష్. మా హోటల్లో కొత్తగా చేరిన మేనేజరు. చాలా ఇంటెలిజెంట్. ఇతడు నరేన్..." అంటూ పరిచయం చేసింది సుజాత.

'హల్లో... గ్లాడ్ టు మీట్ యూ. ఏం చేస్తున్నారు?"-అన్నాడు షేక్‌హేండిస్తూ.

"ఇంకా ఏం చేయడంలేదు!"

"ఓ... ఉద్యోగాన్వేషణలో ఉన్నారన్న మాట. విష్ యు గుడ్‌లక్" అన్నాడతను. సుజాత వైపు తిరిగి

"నేను బ్యాంకుకు వెళ్ళొస్తాను" అని "డ్రైవర్ కారు రెడీ చెయ్" అంటూ వెళ్ళిపోయాడు సతీష్.

"నరేన్! రా...! కాఫీ తీసుకుంటావా?", అంది సుజాత.


నిరంజన్‌కు కాఫీ పేరెత్తగానే ఆకలి గుర్తొచ్చింది.

"ముందు టిఫిన్ తెప్పించు!" మొహమాటం లేకుండా అడిగాడు.

"అలాగే... రా... అక్కడ కూర్చుందాం!" అంటూ ఒక మూలగా కూర్చున్నారు ఇద్దరూ.

## దక్షిణాదిలో ...!

అమీషా పటేల్ తెలుగులో నటించిన 'బద్రి', దాదాపుగా అదే సమయంలో హిందీలో నటించిన 'కహోనా ప్యార్‌హై' చిత్రాలు సూపర్ హిట్ అవడంతో హిందీకే నా ప్రాధాన్యత. ఇకపై తెలుగులో నటించను అని తెగ బిల్డప్ ఇచ్చింది. కానీ ఆ తరువాత హిందీలో నటించిన చిత్రాలు వరుసగా ఫ్లాప్ అవుతుండటంతో మళ్ళీ తెలుగు సినిమాల్లో నటిస్తూ, గుట్టుచప్పుడు కాకుండా చాలా సినిమాల్లో బుక్ అయిందట.



టిఫిను తింటూ వుండగా రఘు విషయం చెప్పాడు.

"అవునా నిరంజన్? నువ్వు చెప్పినట్లు వాళ్ళు ఏ టీస్టాల్లో పెడతారు. ఇంత చదువుకుని ఇదేం పని? నువ్వటువంటి పిచ్చి పనులు చేయకు. నీకు మంచి ఉద్యోగం వస్తుంది. కొంతకాలం ఓపిక పట్టు!" అంది సుజాత ఓదారుస్తూ.

ఆ మాటలతో నిరంజన్‌కి ధైర్యం వచ్చినట్లయింది.

మృగరాజు తనకెంత ఆకలి వేసినా గడ్డి తినదు. తను మంచి ఉద్యోగం సంపాదించి అందరి ముఖం మాడిపోయేట్లు చేయాలి.

అమ్మా నాన్నా సంతోషిస్తారు.

"మా పెద్దవాడు అందరిలాంటి వాడు కాదు. వాడికి మంచి ఉద్యోగమొస్తుందని నాకు ముందే తెలుసు. వాడే మా కుటుంబ పరువు ప్రతిష్ఠలను నిలిపేది. రెండోవాడు ఎందుకూ పనికిరాని వెధవ అని నాకు ముందే తెలుసు..." అంటూ నాన్న రఘు ముందు తనని పొగుడుతారు... ఆ దృశ్యం తలుచుకుంటేనే ఇంత ఆనందంగా ఉంది. నిజంగా జరిగితే....?!

"నరేన్! ఏంటి ఆలోచిస్తున్నావు?"

"అబ్బే! ఏం లేదు సుజా. సాయంత్రం ఎక్కడికైనా వెడదామా?" అనడిగాడు.

"ఇవ్వాళా? కుదరదు నరేన్. కొత్త మేనేజరు వచ్చాడు పని ఉంటుంది" అంది ఎటో చూస్తూ.

"సరే..." క్షణం ఆగి "సుజా..." టేబుల్ పైనున్న ఆమె చేతిని పట్టుకుని ఏదో చెప్పబోయాడు.

ఇంతలో బేరర్ వచ్చాడు.

"మేడమ్! మిమ్మల్ని మేనేజర్ పిలుస్తున్నారు" అని చెప్పాడు.

సుజాత చటుక్కున లేచింది.

"నరేన్ మళ్ళీ కలుద్దాం" అంటూ గబగబా వెళ్ళిపోయింది.

నిరంజన్ ఆమె వెళ్ళిన వైపే చూస్తూ ఉండిపోయాడు.

* * *

పది రోజుల తర్వాత

ఒక సాయంత్రం వేళ రఘు చేతినిండా ప్యాకెట్లతో ఇంట్లోకి వచ్చాడు.

వస్తూనే "అమ్మా! నాన్నా! రమా..." అంటూ అందర్నీ పిలిచి తలొక ప్యాకెట్టు అందించాడు.

"మీ అందరికీ బట్టలు, స్వీట్లు. అమ్మా! ఇదిగో వెయ్యి రూపాయలు ఇంటి ఖర్చులకు.

"ఎలా వచ్చిందిరా ఇంత డబ్బు?, ఏం చేశావు?"

"కంగారు పడకు నాన్నా! నేను నా స్నేహితులతో కలిసి క్యాంటీన్ పెట్టా. ఇవ్వాల్టికి నెల అయింది. మొదటి నెల కలెక్షన్ అందరం పంచుకున్నాం. ఖర్చులు పోను అందరికీ రెండేసి వేలు వచ్చాయి" ఉత్సాహంగా చెప్పాడు.

"క్యాంటీనా?" తండ్రి ముఖం చిట్లించాడు.

"అవును. ఏం... ఏమైంది ఇప్పుడు...?"

"ఏమైందని మెల్లగా అంటున్నావా? ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటెనకాల చచ్చినట్లు... ఇంత చదివి క్యాంటీన్ నడుపుతావా? మన పరువేం కావాలి? చూసినవాళ్ళేమనుకుంటారు? నలుగురిలో నేను తలెత్తుకు తిరగగలనా? చేసింది చాలు... నీ గొప్ప బిజినెస్ కట్టిపెట్టి ఇంకేదైనా ఉద్యోగం చూసుకో. తెల్సిందా?..." కోపంగా అరిచాడు తండ్రి.

అది చూసి అగ్నిపర్వతం బద్దలైందనుకున్నాడు నిరంజన్.

"నాన్నా కష్టపడి పనిచేయడంలో తప్పేముంది? అందరికీ గవర్నమెంటు ఉద్యోగాలే రావాలంటే ఎలా? అన్నయ్య ఐదేళ్ళ నుండీ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. వచ్చిందా? మనకున్న అవకాశాల్ని వాడుకోవాలేగానీ, అందనివాటికై ఆశించి జీవితాన్ని నాశనం చేసుకుంటామా? ఎవరో ఏదో అనుకుంటారని మన కంఠానికి ఉరి వేసుకోలేం కదా! మనం

ఆకలితో చస్తోంటే ఎవరైనా మనకొక పైసా అయినా ఇస్తారా? ఎవరి జీవితాలు వారివి. మనం బ్రతికేది ఇంకొకళ్ళ కోసం కాదు. నా నిర్ణయాన్ని ఎవరూ మార్చలేరు. నేను కాలాన్ని వృథా చేసుకోను. నా ప్రయత్నాన్ని మీరు మెచ్చుకోకపోయినా పర్వాలేదు. నా మనసుకి నచ్చింది చేయడమే నా మతం" అంటూ లోపలికి వెళ్ళిపోయాడు రఘు.

తండ్రి మౌనంగా వుండిపోయాడు. స్తబ్దుగా కూర్చుండిపోయిన తండ్రిని చూసి 'ఆయన చాలా బాధపడుతున్నాడనుకున్నాడు నిరంజన్. రఘు మొండివాడు. వాడు ఎవరి మాటా వినడు. తనైనా మంచి ఉద్యోగం సంపాదించి తండ్రిని సంతోషపెట్టాలి' అనుకున్నాడు నిరంజన్.

తండ్రి ఎప్పుడూ అనేవాడు ' మన భావాలు ఉన్నతంగా ఉంటే అదృష్టం వెతుక్కుంటూ వస్తుందని". 'తనా మాట నిజం చెయ్యాలి, నాన్న కోరిక తీర్చడమే నా ధ్యేయం' అనుకున్నాడు నిరంజన్.

* * *

మర్నాడు ఉదయం లేచి ముఖం కడుక్కుని కాఫీ కోసం వంటగదిలోకి రాబోతుండగా డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని తల్లీదండ్రీ మాట్లాడుకోవడం ఆ మాటల్లో తన పేరు వినిపించడంతో ఆగిపోయాడు.

"ఏవండీ! వచ్చే నెల నుండీ రఘు రెండు వేలు ఇంటి ఖర్చులకు ఇస్తానన్నాడు. రఘు నిజంగా ప్రయోజకుడండీ. ఇక మీరు రిటైరైనా కుటుంబం గురించి నాకేం దిగుల్లేదండీ!" అంటోంది తల్లి.

"అవును లక్ష్మీ! నిన్న ఆవేశంలో తొందరపడి వాడిపై అరిచాను. కాని, ఆలోచిస్తే రఘు చేసిన పని మంచిదే అనిపిస్తోంది. ఏదో ఒక బ్రతుకుతెరువు చూసుకోవాలిగానీ, ఆఫీసరు ఉద్యోగాలే అందరికీ కావాలంటే ఎలా? నిరంజన్ కూడా ఇటువంటిదేదైనా చూసుకుంటే బాగుండును. పోనీ రఘుతో కలిసి..." నిరంజన్ వినలేకపోయాడు. తన గదిలోకి వచ్చేశాడు.

తండ్రి మాటలకు అతనికి దుఃఖం వచ్చింది. నిన్నటివరకూ మంచి ఉద్యోగం చూసుకోమన్న తండ్రి ఈ రోజు ఇలా మాట్లాడేసరికి భరించలేకపోతున్నాడు నిరంజన్.

అవసరాలు మనిషిని మార్చేస్తాయేమో?

తండ్రి రఘుని మెచ్చుకోవడం కంటే రఘుతో తనని కూడా కలవమనడం చెప్పరాని బాధ కలిగించింది.

ఇవ్వాళ చాటుగా అనుకుంటున్నవాళ్ళు రేపు ముఖంమీదే అంటారేమో?! అప్పుడేం చెయ్యాలి? ఏమని చెప్పాలి? పిచ్చెక్కినట్లయింది నిరంజన్‌కు. ఈ రోజుల్లో ఎవరికైనా సంపాదనే ముఖ్యం. ఎలా సంపాదించావని ఎవరూ అడగరు. సంపాదించేవాడికి రాచమర్యాదలు, తనలా తిని కూర్చునేవాడికి అవమానాలు, నిందలు.

ఆ ఇంట్లో క్షణం కూడా ఉండబుద్ధి కాలేదు. గబగబా చొక్కా వేసుకుని బయటికొచ్చాడు.

టైము చూసుకున్నాడు. ఎనిమిదవుతోంది.

ఈ విషయం సుజాతకి చెప్పాలి.

ఇప్పుడు సుజాత ఇంట్లోనే ఉంటుంది. సుజాత తప్ప తనకెవరూ ఆప్తులు లేరు. తల్లీ తండ్రీ కూడా పరాయివారైపోయారు. తనని అర్థం చేసుకుని తనకి బాసటగా నిల్చేది సుజాత ఒక్కతే. ఆమె దగ్గరికి వెళ్ళి తన బాధ చెప్పుకోవాలి, ఓదార్పు పొందాలి అనుకుంటూ సుజాత దగ్గరకు బయలుదేరాడు. సుజాత ఇంటికెళ్ళేసరికి వరండాలో సుజాత తండ్రి కనబడ్డాడు.

"నమస్కారమండీ!" అంటూ పలకరించాడు.

"నువ్వటోయ్! నిరంజన్ రా... రా... కూర్చో!" ఆహ్వానించాడు.

కాస్సేపు కుశల ప్రశ్నలయ్యాక, "సుజాత లేదయ్యా!" అన్నాడు.

"అప్పుడే హోటల్‌కెళ్ళిందా?"

"లేదయ్యా! సుజాతకి పెళ్ళి నిశ్చయమైందిగా. మా బంధువుల్ని పిలవాలని వాళ్ళమ్మా, తనూ రాత్రి బస్సులో విశాఖపట్నం వెళ్ళారు" అన్నాడు.

నిరంజన్ నిశ్చేష్టుడయ్యాడు.

"సుజాతకు పెళ్ళా?..."

"అవునయ్యా! ఆ హోటల్‌లోనే పని చేస్తున్నాడు. మేనేజరు సతీష్. మంచి సంబంధంలే. లక్షాధికారి. కారు, మేడ, పాతిక వేల జీతం. మా సుజాత అదృష్టవంతురాలనుకో..."

క్షణకాలం నోట మాట రాలేదు నిరంజన్‌కి.

ఇది కలా? నిజమా? అనుకున్నాడు.

తనని ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని చెప్పిన సుజాత ఆ మేనేజర్‌ని చేసుకుంటుందా?

"సుజాతకి ఈ సంబంధం ఇష్టమేనా?" అనడిగాడు.

"అదేమిటయ్యా! అమ్మాయే అతన్ని చేసుకుంటానని చెప్పింది. మాదేముంది. దానిష్టమే మా ఇష్టం!"

నిరంజన్ చటుక్కున లేచాడు.

"అదేమిటి వెళ్ళిపోతున్నావ్? కాస్సేపు కూర్చో..." ఆయన మాటలు వినిపించుకోలేదు. గబగబా నడుస్తూ రోడ్డు మీదికి వచ్చాడు.

మనస్సులో అగ్నిగోళాలు బ్రద్దలవుతున్నాయి.

తల వేయి చెక్కలవుతోంది.

నడుస్తున్నాడన్న మాటే గానీ స్పృహ లేదు.

సుజాత ఎంత ద్రోహం చేసింది? తనకుద్యోగం లేదు. అందం లేదు. సతీష్ తన కంటే ధనవంతుడు. పెద్ద ఉద్యోగస్తుడు. అందుకనే వరించింది. అందరూ అవకాశవాదులు. అంతా దగా... మోసం... వంచన....

ఇంటా బయటా అందరూ తన శత్రువులే.

ఎవరికీ తను అక్కర్లేదు.

తన మనసుతో అభిప్రాయాలతో ఎవరికీ పని లేదు.

అందరికీ డబ్బు కావాలి, హోదా కావాలి. అవి ఉన్నవాడికే గౌరవం, వాడికే ప్రేమ, వాడికే ఆదరం...

డబ్బు, హోదా, అంతస్తు లేనివాడు ఎవ్వరికీ పనికిరాడు. అతడు పురుగు కంటే హీనం. అతని బ్రతుకు గడ్డిపరకతో సమానం...

ఛీ.... ఛీ.... ఇటువంటి మనుషుల మధ్య బ్రతికేకంటే చావడం మేలు... హృదయం లేని మనుషుల మధ్య తన లాంటి సున్నిత స్వభావుడు జీవించలేడు. మమత, మమకారాలు లేని ఈ శూన్యపు ఎడారిలో ఒక్క క్షణం వుండలేడు.

చావాలి... చావాలి...

నడవలేకపోతున్నాడు.

ఎండకి శరీరం వణికిపోతోంది.

దాహంతో అల్లాడిపోతోంది. ఆలోచనలతో తల బ్రద్దలవుతోంది. గతాన్ని గురించిన జ్ఞాపకాలు మనస్సుని కత్తిలా కోస్తున్నాయి. కళ్ళు చీకట్లు కమ్ముతున్నాయి.

భూమి ఒక్కసారి గిర్రున తిరిగినట్లయింది.

కళ్ళ ముందు గాడాంధకారం.

'కీచు'మన్న శబ్దంతో ఆగింది కారు.

❀

## కైకూలు

### (స్త్రీ పర్వం)

వపుషాకృతి కల్పించి
మూలధాతు భిస్సను
అందించిన దేవత

ప్రాణవాయు తంతువులను
నాభి నాడి నాదంతో
పలికించిన పరివాదిని

అనుభవాల
గీతలైన
బోధామృత యజ్ఞవేది

ఊడలతో చెట్టయి
తాత తాతల నాటి
కతల నీడనిస్తూ

- సాంధ్యశ్రీ